కథాపేటిక

# విశ్వరూపం

- చిర్రావూరి కృష్ణకిషోర్

మావూళ్ళో ఒకానొక ఉదయాన ఊరిపెద్దలంతా మీటింగు ఏర్పాటు చేసారు. కారణం మరొక పది రోజుల్లో ఆంజనేయస్వామి వారి గుళ్ళో ఉత్సవాలు మొదలుకాబోతున్నాయి. అందుకోసం ఏఏ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే బావుంటుందో చర్చిస్తారు.

మీటింగు మొదలయ్యింది. ఊరి పెద్ద అయిన రాయుడుగారు లేచి ''మన ఊరిలో ఆంజనేయస్వామి ఉత్సవాలు ప్రతీ ఏటికంటే ఈసారి ఘనంగా చేద్దామని మేము అనుకుంటున్నాం. బాపట్ల నుంచి కళాకారుల్ని తీసుకువచ్చి హరిశ్చంద్ర నాటకం వేయిద్దాం అని అనుకుంటున్నాం. మీ ఉద్దేశాలను తెలియజేయండి'' అని చెప్పి కూర్చున్నారు.

ఆయన కూర్చోగానే 'లట్టుగాడు' అని ముద్దుగా పిలుచుకునే తాతారావు లేచి ''మీరు చెప్పింది బానే ఉంది. కానీ వాళ్ళని తీసుకువచ్చి, అన్ని సౌకర్యాలు సమకూర్చి, నాటకం వేయించి పంపాలంటే అధమ పక్షం ఇరవై వేలు అవుతుంది. అంత ఖర్చుపెట్టడం అనవసరం కాబట్టి అయిదువేలు ఖర్చుపెట్టి భోగంమేళాన్ని పెడితే సరిపోతుంది'' అన్నాడు.

ఊరి పెద్దలంతా అతనివైపు గుర్రుగా చూసారు. ఎందుకంటే మూడేళ్ళ క్రితం ఆ మేళాన్ని రప్పించి వారి ఆట పాటలతో జనాన్ని రంజింప జేయించి, వాళ్ళని సాగనంపితే తరువాత తెలిసింది, వాళ్ళు పోతూ పోతూ ఊరి పెద్దలకు దురదలు అంటించిపోయారు. ఆ దురదల్ని పెద్దలు మరచిపోకముందే 'లట్టుగాడు' మళ్ళీ ఆ మేళాన్ని రప్పించాలని చూస్తున్నాడు.

ఊరి పెద్దలందరూ తనని తినేసేలా చూస్తుండటంతో లట్టుగాడు భయపడిపోయి కూర్చున్నాడు.

నేను గొంతును సరిచేసుకుని ''రాయుడుగారూ.. మీకెందుకు? రెండువేలు మాకు ఇవ్వండి. ఊళ్ళో కుర్రకారు అంతా కలసి చక్కని నాటకం వేస్తాం. నేనే శ్రద్ధ తీసుకుని ప్రత్యేకంగా ఒక నాటకాన్ని వ్రాసి మన ఊరి వాళ్ళచేత వేయించి చుట్టుప్రక్కల గ్రామాల్లో మనఊరికి మంచిపేరు తీసుకువస్తాను.'' అన్నాను.

నా వెనుకనున్న కుర్ర గ్యాంగు అంతా నన్ను సమర్థించారు. కానీ మా నాన్న మాత్రం ''ఒరే అబ్బాయ్... మొన్నెదో బేంకు పరీక్ష వ్రాసావు కదరా! అది ఏమైంది?'' అన్నాడు.

విషయం రసపట్టులో ఉండగా సందర్భంలేని ప్రశ్న వేసినందుకు నాన్నపై నాకు చిర్రెత్తుకొచ్చినా తమాయించుకుని ''ఇంకా రిజల్ట్స్ రాలేదు నాన్నా'' అన్నాను.

నాన్న నన్ను పైకీ కిందకీ చూసి ''ముందు ఆ పరీక్షల సంగతి చూసుకో. పరీక్షే సరిగ్గా వ్రాయడం చేతగాని వాడివి ఇంక నాటకాలేం రాస్తావు.'' అన్నాడు వెటకారంగా.

అంతమందిలో నాకు తలకొట్టేసినట్లు అయింది.

ఉక్రోషంగా మా నాన్నని చూస్తూ ''నువ్విలాగే చూస్తూ ఉండు. నేను సిండికేట్ బ్యాంకు మేనేజర్ని అవుతాను'' అన్నాను.

నాన్న కోపాన్ని చూసి నవ్వుతూ ''ఏమో... సిండికేట్ బ్యాంకు మేనేజర్వి అవుతావో లేక సింగినాదం బ్యాంకు మేనేజర్వి అవుతావో దేముడికే తెలియాలి. సర్లేగానీ నీకు ఈ నాటకాలూ, బూటకాలూ ఎందుకురా... ఈ ఊరి వాళ్ళతో నువ్వు పడలేవు.'' అన్నాడు బుజ్జగింపుగా.

''నాన్నా నన్ను తుక్కవ అంచనా వేయకు. నా నాటకాన్ని... ఛీ.. ఛీ... నా నాటకం ఏమిటి? మేమంతా వేసే నాటకం చూసి మీరంతా డంగైపోయి నాకు దండలేస్తారు. ఇదే నా ఛాలెంజ్.'' అన్నాను.

రాయుడుగారు నవ్వుతూ ''సరేనయ్యా రాజా... నీ మాట మీద నమ్మకంతో ఇంకెవర్నీ మన ఊళ్ళో నాటకానికి పిలవను. ఈఏడు ఉత్సవంలో నాటకం మీదే... నీకు సాయంగా మా అబ్బాయి గోపి ఉంటాడు. మంచి నాటకాన్ని వేసి ఊరివాళ్ళ మన్ననలు పొందండి'' అన్నారు.

మీటింగు ముగిసింది! రాయుడిగారి అబ్బాయి గోపిని వెంటబెట్టుకుని నేను రంగంలోకి దిగాను.

• • •

ముందుగా కుర్రాళ్ళ సమావేశం ఏర్పాటయింది. నేను ఈలోపు నాటకాన్ని తయారుచేసాను. ఆ నాటకం పేరు ''శ్రీకృష్ణ రాయభార విశ్వరూప తులాభార కురుక్షేత్రం''.

ముందుగా మేకప్ చేసే వాడికోసం వెతికాను. పక్క ఊరి వీరాస్వామి మేకప్ మేన్గా పనిచేస్తానన్నాడు. అతనికి కొత్తే అయినా శ్రద్ధగా చేస్తానన్నాడు. కిరీటాలు, బట్టలు, గడ్డాలు అన్నీ అతనే సమకూర్చాలి. కుర్రాళ్ళంతా దీనికి సరేనన్నారు.

కృష్ణుడి వేషం వేయడానికి 'దాసు' ఒప్పుకున్నాడు. నాలుగు బాటిల్స్ కొనుక్కోవడానికి డబ్బులిస్తే చాలన్నాడు. దీనికి కూడా కుర్రకారు తమ హర్షాన్ని వ్యక్తం చేసింది. ఇక పాత్రలు... పాత్రధారులు...

కొమరి వెంకటేశు ధృతరాష్ట్రుడిగా నటిస్తానన్నాడు. కానీ ఒక షరతు పెట్టాడు. ఆ షరతు ఏమిటంటే కాంతమ్మ కూతురు అయిన 'రంగి' గాంధారి వేషం వెయ్యాలన్నాడు.

ఆమె అలా వెయ్యకపోతే తను ధృతరాష్ట్రుడిగా వేషం వెయ్యనన్నాడు. ఏమిటో వాళ్ళిదరికీ ఉన్న అవినా 'బావ' సంబంధం...

నేను మా కుర్ర గ్యాంగును వెంటేసుకుని వెళ్ళి కాంతమ్మ ఇంటిపై దండయాత్ర చేసాను. మా దండును చూసి భీతిల్లిన కాంతమ్మ తన కూతురిచేత వేషం వేయించడానికి ఒప్పుకుంది. నేను 'హమ్మయ్య' అనుకున్నాను.

మిగతా పాత్రధారులందరూ తేలికగానే తయారయ్యారు. వాళ్ళచేత నాలుగు రోజులపాటు రిహార్సల్ వేయించి తృప్తిపడ్డాను.

• • •

నాటకం వేసేరోజు రానేవచ్చింది. సాయంకాలం అయ్యింది. మా నాటకాన్ని చూసి తరించడానికి మా ఊరివాళ్ళే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి జనాలు తండోపతండాలుగా తరలివచ్చారు. స్టేజీ చుట్టూరా ఇసుకవేస్తే రాలనంత జనం! తమ బిడ్డల నటనా కౌశల్యాన్ని కన్నుల పండువుగా వీక్షించడానికి వచ్చిన తల్లిదండ్రులు, దేవాలయ అధికారులూ ముందు ఉన్న చెక్క బెంచీలపై కూర్చున్నారు. వాళ్ళ వెనుకగా మిగిలిన జనం నించున్నారు.

నాటకం ఇంకొక అరగంటలో మొదలవుతుందనగా శ్రీకృష్ణ వేషధారి నా వద్దకు వచ్చి ''డబ్బులు కావాలి'' అని అడిగాడు. ముందుగా అనుకున్నదాని ప్రకారం డబ్బులు తీసి అతనికి ఇచ్చాను. అతను కూనిరాగం తీస్తూ అక్కడి నుంచి మేకప్ రూమ్‌వైపు నడిచాడు. నేను లైటింగ్ వాడికోసం వెతుకుతూ ముందుకు నడిచాను.

కొద్దిసేపటి తర్వాత గోపి నావద్దకు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

అతడి కంగారును చూసి ''ఏమిటి గోపీ ఏమైంది'' ఇప్పుడెలా అనుకుంటూ యధాలాపంగా గుడివైపు చూసాను. శాస్త్రిగారి అబ్బాయి అయిన సుబ్బారావు గుళ్ళో పూజల్ని పూర్తి చేసుకుని ఇంటికి వెళ్తున్నాడు. అతనెప్పుడూ నాటకాలు వెయ్యలేదు. కానీ డైలాగులు వ్రాసి ఇస్తే 'దాసు'లాగా బాగా చెప్పగలడు. అంతే...

పరుగున వెళ్ళి సుబ్బారావుకు అడ్డంపడ్డాను.

సుబ్బారావు నన్ను విచిత్రంగా చూసాడు.

''నువ్వు కృష్ణుడివి'' అన్నాను నేను ఆయాసంతో.

''కాదు... నేను సుబ్బారావుని'' అన్నాడు అతను భయంగా.

అతన్ని మేకప్ రూమ్‌లోకి పంపేశాను.

పది నిముషాల తరువాత మేకప్ రూమ్‌లోంచి టెంపరరీ కృష్ణుడు బయటకు వచ్చాడు. అతనలా నడచివస్తుంటే కదలివస్తున్న కలియుగ కృష్ణుడిలా కనిపించాడు నాకు! అతను నా వద్దకు వచ్చి ''రాజూ, వేషం వేసుకున్నాను. మరి డైలాగులు ఎప్పుడు చెప్పాలో ఏమిటో!'' అన్నాడు.

''సుబ్బారావు! అంతా రెడీ చేసాను. ఇదిగో ఈ కాగితం మీద నీ డైలాగులు వ్రాసాను. నేను తలమీద చెయ్యిపెట్టుకుని ''ఊ'' అంటాను. వెంటనే నువ్వు ఈ



అని అడిగాను.

''రాజూ నువ్విచ్చిన డబ్బులతో శ్రీకృష్ణుడి వేషం వేసుకున్న దాసు ఫుల్లుగా తాగి పడిపోయాడు. ఎన్ని ఉపచారాలు చేసినా, మజ్జిగ తాగించినా, నిమ్మకాయ మర్దనా చేసినా మైకం నుంచి కోలుకోవడంలేదు.'' అన్నాడు.

నా ప్రాణాలు పోయినంత పనయింది. నేను వ్రాసిన నాటకంలో కృష్ణుడికి రెండే డైలాగులుంటాయి. కానీ వాటిని గట్టిగా చెప్పగలిగేవాడు 'దాసు' మాత్రమే.

''కాదు నువ్వు కృష్ణుడివే.'' రెట్టించి అన్నాను నేను.

''ఒట్టేసి చెపుతున్నాను... తల్లితోడు.. నేను సుబ్బారావునే.'' ఏడుపు మొహంతో అన్నాడు సుబ్బారావు.

అతనికి పరిస్థితి అంతా వివరించి చెప్పి టెంపరరీ కృష్ణుడిగా వేషం వేయమని బ్రతిమాలాను. అతను ససేమిరా చెయ్యనన్నాడు. చాలాసేపు బ్రతిమాలిన తర్వాత అతను సరేనన్నాడు.

అతను అలా అనడమే మహాభాగ్యంగా భావించి డైలాగులు చదవాలి.'' అన్నాను.

సుబ్బారావు నాచేతిలోని కాగితాన్ని తీసుకుని చదువుకుంటూ మేకప్‌రూంలోకి వెళ్ళిపోయాడు.

జనం నాటకాన్ని మొదలుపెట్టమని అరుస్తున్నారు. చీకటి పడుతోంది.

గోపి వెళ్ళి మేకప్‌రూంలోని పాత్రధారుల్ని స్టేజీ మీదకు వెళ్ళమని చెప్పాడు.

కొంతసేపటి తరువాత ప్రార్థనా శ్లోకంతో నాటకానికి

## మురికితో ఆరోగ్యం

అమెరికాలో ఈమధ్య కొత్తగా శాస్త్రజ్ఞులు పిల్లలపై రీసెర్చి జరిపారు. అందువల్ల ఏమి తేలిందంటే, పరిశుభ్రంగా ఉండే పిల్లలకన్నా, అపరిశుభ్రంగా ఉండే పిల్లకాయలే ఎక్కువ ఆరోగ్యంగా ఉంటారని. ఆశ్చర్యపడకండి, మరి. ఇది నిజం! రోజూ స్నానం చేసి, చేతులు రోజుకు ఐదుసార్లు కడుక్కుని పువ్వుల్లా వుండే పిల్లలకు ఉబ్బసంవంటి వ్యాధులు, మకిలిగా ఉన్న పిల్లలకంటే ఎక్కువని శాస్త్రజ్ఞులు సెలవిచ్చారు. శుభ్రంగా ఉన్న పిల్లల కన్నా, అపరిశుభ్రంగా ఉండే పిల్లల ఆరోగ్యం 25 శాతం మెరుగ్గా ఉంటుంది అని వారు ప్రకటించారు. ఇదేదో గమ్మత్తుగా ఉంది కదా!

## తల్లిపాల బ్యాంక్


అనేక బ్యాంకులను గురించి మనం విన్నాం. తల్లి పాల బ్యాంకు గురించి మనం విన్లేదుగదా! అది ముంబాయిలోని లోకమాన్య తిలక్ మ్యునిసిపల్ జనరల్ హాస్పటల్లో ఉంది. 50 మంది శిశువులకు అచ్చట పాలు లభిస్తాయి.

- కొడిమెల

## అతిపెద్ద గ్రహం

సౌర కుటుంబంలోని గ్రహాలలోకెల్లా అతిపెద్ద గ్రహం ఏది అని అడిగితే చాలా తేలిగ్గా 'జూపిటర్' అని ఎవరైనా చెప్పేస్తారు. కానీ ఇతర గ్రహాలతో పోల్చి చూస్తే ఈ గ్రహం ఎంత పెద్దదో ఊహించి చెప్పటం అందరికీ సాధ్యపడదు. సింపుల్గా చెప్పుకోవాలంటే జూపిటర్ గ్రహంలో 1030 భూగోళాలు ఇముడుతాయి. అంతపెద్దది జూపిటర్. అంతేకాదు ఈ గ్రహం కేంద్ర బిందువు దగ్గర ఉష్ణోగ్రత రమారమి సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రత అంత ఉంటుంది.

- భూక్యా గోపీనాయక్




తెర తొలిగింది! స్టేజీ మీద ఉన్న కుర్చీలలో రెండు కుర్చీలు ఖాళీగా ఉన్నాయి.

నాటకం మొదలయ్యింది. దుర్యోధనుడు డైలాగు చెపుతున్నాడు.

గుడ్డివాడయిన ధృతరాష్ట్రుడు గాంధారివైపుఓర చూపులు చూస్తున్నాడు. కళ్ళకు పల్చని గుడ్డకట్టుకున్న గాంధారి ఆ గుడ్డలోంచి ధృతరాష్ట్రుణ్ణి చూస్తూ కవ్విస్తోంది.

నేను అదిరిపడ్డాను. తాను ధృతరాష్ట్రుడిలా నటించాలంటే 'రంగి'చేత గాంధారి వేషం వేయించాలని వెంకటేశు ఎందుకు అడిగాడో నాకు అర్థం అయ్యింది. 'ఓర్నీ' అనుకున్నాను.

దుర్యోధనుడు డైలాగ్ చెప్పడం పూర్తి చేసాడు. అప్పుడు డైలాగ్ విదురుడు చెప్పాలి. కానీ విదురుడి కుర్చీ ఖాళీగా ఉంది!

''విదురుడు ఏడి?'' గాబరాగా అడిగాను.

''దాహమేసి సోడా తాగడానికి కిళ్ళీకొట్టు దగ్గరకి వెళ్ళాడు.'' అని చెప్పాడు గోపి.

అంతలో విదురుడు జరదా కిళ్ళీ నములుతూ వచ్చాడు.

''ఏమయ్యా ఏమిటి ఆలస్యం? డైలాగు చెప్పు.'' అన్నాను విదురుడితో.

విదురుడు డైలాగును గుర్తు తెచ్చుకుంటూ ''మనం ఎక్కడ ఉన్నాం'' అని అడిగాడు.

''పందిరి కింద, స్టేజీకి పైన'' జనంలోంచి ఎవరో ఆకతాయి చెప్పాడు.

జనం గొల్లుమన్నారు! స్క్రిప్టులో ఉన్న విదురుడి డైలాగును గుర్తుచేసాడు గోపి.

డైలాగ్ గుర్తుకు రావడంతో చెప్పడం మొదలుపెట్టాడు విదురుడు.

సరిగ్గా అదే సమయంలో...

ఒక ప్రభంజనంలా... ఒక భూకంపంలా.. స్టేజీ మీదకు దూసుకుంటూ వచ్చాడు భీష్ముడు. వస్తూనే అశ్వత్థామ మీదకు వెళ్ళి అతని గడ్డాన్ని చేతులతో లాగాడు.

అశ్వత్థామ పెట్టుడుగడ్డం భీష్ముడి చేతిలోకి వచ్చేసింది.

నలుగురి ముందూ భీష్ముడు తన గడ్డాన్ని పీకి అవమానించడంతో అశ్వత్థామకు మా చెడ్డ కోపం వచ్చేసింది. ఆ కోపకారణంగా అశ్వత్థామ నోటి నుండి 'బూతులు' అనే పేరు కల్గిన సంస్కృత పదాలు వెలువడ్డాయి. దాంతో కోపం వచ్చిన భీష్ముడు అశ్వత్థామను కొట్టడానికి సిద్ధపడ్డాడు.

నా స్క్రిప్టులో లేని సంఘటనలు, డైలాగులు స్టేజీమీద జరుగుతూ ఉండడంతో నాకు మతిపోతోంది.

నా విషయాన్ని, పరిస్థితిని అర్థం చేసుకున్న గోపి తన కళ్ళతో ధృతరాష్ట్రుడి వెనుకనున్న రాజభటులకు సైగ చేసాడు! అతని సైగను అర్థం చేసుకున్న రాజభటులు ఇద్దరూ అశ్వత్థామను, భీష్ముడిని గట్టిగా పట్టుకున్నారు.

నేను వాళ్ళ వద్దకు వెళ్ళి ''ఎందుకయ్యా మీరు కొట్టుకుంటున్నారు?'' అని అడిగాను.

భీష్ముడు కోపంతో ''నా తెల్లగడ్డాన్ని వీడు పెట్టుకువచ్చాడు'' అని అశ్వత్థామపై ఫిర్యాదు చేసాడు.

జనం అరవడం మొదలుపెట్టారు.

నేను కంగారుగా గడ్డాల గొడవను పరిష్కరించి నాటకం కొనసాగించాను.

నాటకం కొంతసేపు గడిచేసరికి 'భీష్ముడు' లేచి ఏదో పనున్నవాడిలా స్టేజీ దిగాడు. ఇంకా పావుగంటవరకు 'భీష్ముడి'కి డైలాగు ఏమీ లేదుకదా అనుకుని నేనూ ఏమీ మాట్లాడలేదు.

నాటకం రసవత్తరంగా నడుస్తున్న సమయంలో హఠాత్తుగా... ఆంజనేయస్వామి స్టేజీ మీద ప్రత్యక్షం అయ్యాడు.

నేను అదిరిపడ్డాను. నేను వ్రాసింది 'భారతం'లోని సన్నివేశం. కానీ రామాయణంలోని ఆంజనేయుడు ఇక్కడికెలా వచ్చాడు? జనం కూడా అదే సంశయంలో ఉన్నారు.

స్టేజీ మీద ఆంజనేయుడు వీరావేశంతో నాట్యం చేస్తున్నాడు. ఖాళీగా ఉన్న కుర్చీలను తన్నుతున్నాడు.

నేను ఆలోచిస్తూనే ఉన్నాను! నేను వ్రాసిన నాటకంలో ఆంజనేయుడి పాత్ర లేదు, మరి ఆంజనేయుడు ఎలా వచ్చాడబ్బా?...

ఆంజనేయుడు చేస్తున్న హడావుడికి ధృతరాష్ట్రుడు తన గుడ్డితనాన్ని మరచి గుడ్లప్పగించి చూస్తున్నాడు. గాంధారి తన కళ్ళకున్న గుడ్డను విప్పేసి మరీ చూస్తోంది.

మిగిలిన వాళ్ళ సంగతి సరేసరి...

గోపి రాజభటులకు సైగ చేసాడు! రాజ భటులిద్దరూ స్టేజీదిగి పరుగెత్తుకుంటూ వెళ్ళి నూనె, గుడ్డపీలికలు తెచ్చి ఆంజనేయుడిని పట్టుకుని, అతని తోకకు నూనె గుడ్డల్ని చుట్టి నిప్పుపెట్టారు.

తన తోక కాలిపోతూ ఉండడంతో హడలిపోయిన ఆంజనేయుడు భయంతో అటూ ఇటూ పరుగులు తీసాడు.

నాకు స్పృహ తప్పేలా ఉంది... హతవిధీ... కురుక్షేత్రంలో లంకాదహనమా?

ఆంజనేయుడి తోక సగం కాలిపోయింది. ప్రాణభయంతో అరుస్తూ జనం మధ్యలోంచి దూసుకుపోయాడు ఆంజనేయుడు. శ్రీకృష్ణుడిని తీసుకు వెళుతున్న వసుదేవునికి యమునా నది రెండుగా చీలి దారి ఇచ్చినట్లుగా, కాలుతున్న తోకతో పరుగిడుతున్న ఆంజనేయుడికి జన సందోహం దారి ఇచ్చింది. అలా

దూసుకుపోయిన ఆంజనేయుడు వీధి చివరన ఉన్న బోరింగ్ పంపువద్దకు వెళ్ళి నీళ్ళు కొట్టి ఆ నీళ్ళలో తన కాలుతున్న తోకను ముంచి, మంటలను ఆర్పి 'హమ్మయ్య' అనుకున్నాడు.

నేను వ్రాసిన నాటకంకంటే, అనుకోకుండా జరిగిన ఆంజనేయుడి హడావుడి జనాలకు బాగా నచ్చినట్లుంది! పరిస్థితి అర్థంకాక నేను తల పట్టుకున్నాను.

జనంలోంచి ఎవరో ''రాజూ! నాటకం కొనసాగించు'' అన్నారు.

నేను ''ఊ!'' అన్నాను. అంతే... నేను తలమీద చెయ్యి పెట్టుకుని ''ఊ'' అని ఎప్పుడంటానా అని చూస్తున్న సుబ్బారావు, నన్ను చూసి, నేను 'ఊ' అనడంతో ఒక్క గంతులో మైకు వద్దకు వచ్చి పద్యం పాడడం మొదలుపెట్టాడు. సందర్భం లేకుండా పాడుతున్న కృష్ణుణ్ణి చూసి జనం అరవడం మొదలుపెట్టారు. కానీ జనం అరుపుల్ని ప్రోత్సాహంగా భావించి ఇంకా ఉత్సాహంగా పాడడం ప్రారంభించాడు కృష్ణుడు.

గోపి రాజభటులకు సైగ చేసాడు! వాళ్ళిద్దరూ కృష్ణుణ్ణి జబ్బలు పట్టుకుని ఈడ్చుకుపోయి కుర్చీలో కూలదోశారు. ఆ సంఘటనకు కృష్ణుడు కోపంతో స్టేజీ దిగి వెళ్ళిపోయాడు.

ఈలోపు ఎవరో నలుగురు వ్యక్తులు స్టేజీ వద్దకు వచ్చారు.

''ఎవరయ్యా మీరు'' అడిగాను నేను చిరాకుగా.

''సీతా, రామ, లక్ష్మణ, భరతులమండి'' చెప్పారు వాళ్ళు.

నేను హడలిపోయాను. నేను వ్రాసింది భారతగాధ, రామాయణగాధా అనేది నాకే అర్థం కావడంలేదు.

''అయ్యా మమ్మల్ని స్టేజీ ఎక్కయ్యమంటారా'' అడిగారు వాళ్ళు.

''వద్దు... వద్దు... వెళ్ళిపోండి'' అన్నాను నేను భయంతో కూడిన కంగారుతో.

''ఎక్కడికి వెళ్ళమంటారండయ్య'' నమ్రతగా అడిగారు వాళ్ళు.

''వనవాసానికి వెళ్ళిపోండి'' చిరాగ్గా చెప్పాను నేను.

''చిత్తం'' అంటూ వెళ్ళిపోయారు వాళ్ళు.

ఈలోపు గోపీ నావద్దకు వచ్చి ''మన మేకప్ మేన్ వీరాస్వామికి కొత్తకదా. అందుకని అతనికి తెలిసున్న వేషాలు అన్నీ వేసేసాడు. మరికొద్దిసేపట్లో గాంధీతాత, నెహ్రూ కూడా వస్తారట'' అని చెప్పాడు.

నాకు పిచ్చెక్కేలా ఉంది. యధాలాపంగా కర్టెన్‌వైపు చూసిన నేను కంగారుపడ్డాను. ఎవరో తొంగి చూస్తున్నారు.

నా గుండె గుభేలుమంది. ''ఎవరదీ'' అంటూ ప్రశ్నించాను.

''నేను భీష్ముడిని'' చెప్పాడు ఆ వ్యక్తి సిగ్గుపడుతూ.

''భీష్ముడివైతే వచ్చి కూర్చో'' అన్నాను నేను కోపంగా.

ఆ వ్యక్తి ఇంకా సిగ్గుపడిపోతున్నాడు. గోపీ భటులకు సైగ చేసాడు. వాళ్ళిద్దరూ వెళ్ళి ఆ వ్యక్తిని లాక్కొచ్చారు. ఆ వ్యక్తి ముఖాన్ని చూసి నేను అదిరిపడ్డాను. కారణం... అతని తెల్లగడ్డం కాలిపోయి ఉంది.

''ఏమైంది?'' గట్టిగా అరిచాను నేను.

''బీడీ వెలిగించుకుంటుంటే మంటతగిలి గడ్డం కాలిపోయింది.'' చెప్పాడు తాపీగా.

అతన్ని చితక్కొట్టాలని అనిపించినా, కొడితే కోపం వచ్చి వెళ్ళిపోవడమో, లేక నన్ను చితకబాదడమో చేస్తాడనే భయంతో ''సర్లే కూర్చో'' అన్నాను.

అతను సిగ్గుపడుతూ వెళ్ళి తన కుర్చీలో కూర్చున్నాడు.

కర్ణుడు డైలాగ్ చెపుతుండగా ఒక వ్యక్తి వచ్చి ''ఒరేయ్ కర్ణుడూ... మీ ఆవిడికి పురుడు వచ్చిందిరోయ్... ఆడపిల్ల'' అన్నాడు.

అంతే స్టేజీ మీద నుంచి కర్ణుడు మాయమైపోయాడు.

ధృతరాష్ట్రుడు పదేపదే 'రంగి' అలియాస్ 'గాంధారి'ని సైట్ కొడుతుండంతో నేను అతణ్ణి మందలించాను. అంతే వాళ్ళిద్దరూ కోపంతో వెళ్ళిపోయారు.

అలా ఒక్కొక్కరూ వెళ్ళిపోగా స్టేజీ మీద చివరకి నేనూ, గోపీ, భటులూ మిగిలాం.

పక్క ఊళ్ళ నుండి వచ్చిన గ్రామస్తులు కొందరు స్టేజి మీదకు వచ్చారు.

వచ్చీ రాంగానే ''చూడు బాబూ ఈ నాటకాన్ని ఈ ఊళ్ళో వేసారు కాబట్టి సరిపోయింది. అదేకనుక మా ఊళ్ళో వేసి ఉంటే మిమ్మల్ని చేలగట్లమ్మట, కాలవ గట్లమ్మట తరిమి, తరిమి చావగొట్టే వాళ్ళం... ఛీ... ఈ మాత్రం దానికేనా మేమంతా ఇంతదూరం వచ్చాం'' అంటూ వెళ్ళిపోయారు.

మరికొంతసేపటికి ఆ ప్రదేశం ఖాళీ అయిపోయింది. ఈ విషయం తెలియని గాంధీతాత, నెహ్రూ, గురజాడ నడచి వస్తున్నారు.

''చూశారా, వీళ్ళని నమ్ముకున్నందుకు నట్టేట్లో ముంచారు.'' అన్నాడు లట్టుగాడు.


రాయుడుగారు, మరికొందరు ఊరిపెద్దలు, దేవాలయం అధికార్లు మావైపు కోపంగా చూసారు.

గాంధీతాత స్టేజీ ఎక్కి ''నేనేం చెయ్యాలి బాబూ'' అన్నాడు.

నాకు మాచెడ్డకోపం వచ్చి అతని చేతిలో కర్రలాక్కుని రెండు వడ్డించాను. గాంధీతా, నెహ్రూ, గురజాడ పరుగులంకించుకున్నారు.

నాకు పిచ్చెక్కి తలపట్టుకుని స్టేజీమీద కుర్చీలో కూలబడ్డాను. ★

## మరో కేరక్టర్ ఆర్టిస్ట్



మరో సంవత్సరంలోపలే హీరో మోహన్‌బాబు కేరక్టర్ ఆర్టిస్ట్‌గా మారబోతున్నాడా?! 'అవును' అన్న జవాబే అతడి సన్నిహితులు చెపుతున్నారు. 'పెదరాయుడు' చిత్రమే అతడికి ఆఖరి విజయం. ఈమధ్య వరుస ఫ్లాపులతో అతడితో సినిమా తీసేందుకు బయట నిర్మాతలెవరూ ముందుకు రావడంలేదు. అలాంటి స్థితిలో అతడే వరుసగా సినిమాలు తీసుకుంటూ తన హీరో ఇమేజ్‌ని కాపాడుకుంటూ, మరీ గోళ్ళు గిల్లుకునే పరిస్థితి రాకుండా కాపాడుకుంటూ వస్తున్నాడు. చివరికి 'యమజాతకుడు' సినిమా ఎక్కువ బడ్జెట్‌తో తన హీరో ఇమేజ్ నిలిపే చిత్రంగా తయారు చేసాడు. ఆ చిత్రం కోసం విపరీతంగా డబ్బు అప్పుచేసాడు. ఇప్పుడు ఆ అప్పులు తీర్చవలసిన బాధ్యత అతడి మీద ఉంది. ఇటు హీరోగా అవకాశాలు లేవు. అందుకే ఏదో వేషం వేసి, డబ్బులు సంపాదించాలనే ఆలోచనలో అతడు ఉన్నాడట. సో! మనం వచ్చే సంవత్సరం మోహన్‌బాబు సరికొత్త వేషాలను చూడొచ్చు. కేరక్టర్ ఆర్టిస్టుగా మోహన్‌బాబు సక్సెస్ కావాలని కోరుకుందాం.

- జె.వి.బాబు

